


## గ్రామసభలు విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

వివరాలు 2లో..


# మనం
# కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 | పేజీలు 15 | www.manamepaper.com


# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన




- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్
- ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతుల అందజేత

2లో..

**రాజన్న సిరిసిల్ల, మార్చి(మనం ప్రతినిధి ):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ. 10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగిం చుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి

- మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ నైజం

- హరీష్ రావు నోట ప్రతి రోజు అబద్దాలే
- అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్ లకే ఎక్కువ సమయం
- ప్రతి ఎన్నికల్లో ఓటమితో నైనా జ్ఞానోదయంకానీ బీఆర్ఎస్ నాయకత్వం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

2లో..



**పెద్దపల్లి మార్చి 31 (మనం ప్రతినిధి):** తెలంగాణ అసెంబ్లీ సి ఎల్ పి మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రభుత్వవిప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని అన్నారు.

## అకాల వర్షం... అపార నష్టం

**సుల్తానాబాద్, మార్చి 31 (మనం న్యూస్):** సుల్తానాబాద్ మండలంలో సోమవారం తెల్లవారుజామున భారీ ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం వల్ల పలుచోట్ల మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. మండలం లోని రేగడి మద్దికుంట, కనుకుల, చిన్నకల్వల, సుద్దాల, మంచరామితో పాటు పలు గ్రామాల్లో చేతికి పంట అందే సమయంలో ఈ అకాల వర్షం పడడం రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

- మిగతా 2లో..



## బాధితుల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ చూపాలి

కరీంనగర్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) వెంకటరమణ



**జమ్మికుంట, మార్చి 31 (మనం న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు సత్వర సేవలందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కరీంనగర్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) వెంకటరమణ అన్నారు. జమ్మికుంట గ్రామీణ సీఐ కార్యాలయాన్ని మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కార్యాలయ పరిసరాలను మరియు రికార్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. విధుల నిర్వాణ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న

- మిగతా 2వ పేజీలో..




2లో..

## ప్రజలను గమ్యానికి చేర్చే బాధ్యత డ్రైవర్లదే..

- ఎసిపి కిరణ్ కుమార్
- బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

**బెల్లంపల్లి, మార్చి 31,(మనం న్యూస్):** ప్రజలను సురక్షితంగా గమ్యానికి చేర్చే బాధ్యత డ్రైవర్ల పై ఉంటుందని బెల్లంపల్లి ఏసీపి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు బెల్లంపల్లి పోలీసులు అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా పద్మశాలి భవన్లో బెల్లంపల్లి పోలీసులు ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు అంజయ్య బృందం ఆటో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ప్రతిరోజు వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

(మొదటి పేజీ తరువాయి)



రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ నైజం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నా బీఆర్ఎస్ కు మాత్రం జ్ఞానోదయం జరగడంలేదని విమర్శించారు. అసెంబ్లీలో తాము గొంతు నొక్కితే అసెంబ్లీ రికార్డుల ప్రకారం 4 గంటల16 నిమిషాలు ఎలా మాట్లాడారని విజయ రమణారావు హరీష్ రావును ప్రశ్నించారు. హరీష్ రావు నిజాయితీ ఏమిటో ఈ లెక్కలే చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలాడడంలోనూ దిగజారి పోయారని ఆయన వాఖ్యానించారు. అబద్ధాలు ఆడితేనే బతికేస్తాయికి హరీష్ రావు చేరారని అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వివరించారు. కేటీఆర్, హరీష్ రావులు ఇద్దరు కలిసి దాదాపు 6:00 గంటలు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు, సీఎం కంటే మూడు గంటలు వీరే ఎక్కువగా మాట్లాడినట్టు అసెంబ్లీ రికార్డులే తెలుపుతున్నాయని విజయ రమణారావు వెల్లడించారు. అయినప్పటికీ తమ గొంతు నొక్కారని బీఆర్ఎస్ నేతలు పేర్కొనడం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీని గాంధీభవన్ గా మార్చారని అనడం నీతి బాహ్యమని విజయ రమణారావు మండిపడ్డారు. ప్రతిపక్షాలకే మూడు గంటలు ఎక్కువగా మాట్లాడే అవకాశం కల్పించడం రాష్ట్ర ప్రయోజనాల కోసమా.. లేక గాంధీభవన్ గా మార్చినట్టా.. ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రోజు రాత్రి 10 నుండి అర్ధరాత్రి వరకు కూడా అసెంబ్లీ నడిచిన రోజులు ఉన్నాయని అన్నారు. ఇలా ప్రజా సమస్యల కోసం అసెంబ్లీని నడిపితే దిశా దశ లేని రీతిలో నడిపారని అనడం కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే అని పేర్కొన్నారు. అన్ని పద్దుల మీద సమగ్ర చర్చ జరిగిందని, అన్ని పద్దులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం చివరలో వాకౌట్ చేసి వెళ్లిపోవడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందని చెప్పారు. గత 10 ఏళ్లలో అసెంబ్లీలో కెసిఆర్, కెటిఆర్ చేసిన ప్రసంగాలు కూడా ఎథిక్స్ కమిటీకి పంపాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఘోర ఓటమి చెందినప్పటికీ ఆ పార్టీకి జ్ఞానోదయం జరగడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జి లేదా హౌస్ కమిటీతో మైనింగ్ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేయడంలో అర్థం లేదన్నారు. ముఖ్యమంత్రి సిబి సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించినప్పటికీ ఎందుకు అంగీకరించడం లేదని విజయ రమణారావు ప్రశ్నించారు. కవిత జైలులో ఉన్నప్పుడు బిజెపి నేతల కాళ్లు పట్టుకోవడానికి ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన కేటీఆర్, హరీష్ రావులు ఈరోజు రాష్ట్రాన్ని 10 ఏళ్లపాటు దోచుకున్న ఆస్తుల పంపకంలో తేడాలు రావడంతో కొట్లాడుకుంటున్నారని చెప్పారు. వీరి ధ్యాసంతా అక్రమార్జన కోసమే కానీ ప్రజల కోసం కాదని, ప్రజా ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం అంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల కోసమే అసెంబ్లీని కుదించారని విమర్శించడం సబబు కాదన్నారు, గతంలో టిఆర్ఎస్ కంటే ఎక్కువగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని ఆయన స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా అనగదొక్కారని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత బట్టి విక్రమార్క కు ఆ హోదా దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దళితుడిని ప్రతిపక్ష నాయకుడుగా ఉండకుండా చేశారని, ఈ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందుకే అసెంబ్లీ సమావేశాలను రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ విప్ విమర్శించారు. రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామసభలు విజయవంతం చేయాలి

**కరీంనగర్ మార్చి 31(మనం బ్యూరో):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ–సభల నిర్వహణ. విజయవంతానికి చేపట్టవలసిన ప్రణాళికపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామసభలు ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. దీంతోపాటు కొత్తగా ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా వైద్యానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. లబ్ధి పొందిన ప్రజల అభిప్రాయాలను గ్రామసభ ముందుంచాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామసభల్లో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డిపిఒ జగదీశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం... అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)

పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏఈఓలు పరిశీలించారని, సుల్తానాబాద్ మండలంలో 484 మంది రైతులకు సంబంధించిన 460 ఎకరాల్లో మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి తెలిపారు, ఏ డి ఏ టెక్నికల్ అధికారి కాంతారావు నెలకొరిగిన పంటలను పరిశీలించారు, కాగా ప్రభుత్వం పంటకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ప్రజలను గమ్యానికి చేర్చే బాధ్యత డ్రైవర్లదే..

(మొదటి పేజీ తరువాయి)

కంటి చూపు లోపం కూడా ప్రమాదాలకు కారణం అవుతుందని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించడం అవసరమని తెలిపారు. డ్రైవర్లు జాగ్రత్త గా వాహనాలు నడిపి ప్రమాదాలను తగ్గించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, వారం రోజుల్లోగా వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని లేకుంటే బెల్లంపల్లిలో ప్రత్యేక డ్రైవ్ చేపడుతామని పేర్కొన్నారు. నియమాలు పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యతగా తీసుకోవాలని, శాంతి భద్రతల తో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ కూడా తమ విధుల్లో భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనోక్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు అరుణ సుందరి, వినోద్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ను ప్రశంసించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ... హుజురాబాద్ డివిజన్ పరిధిలో పోలీసు అధికారుల పనితీరు బాగుందని అన్నారు. నేరాల నియంత్రణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, హుజురాబాద్, జమ్మికుంట పట్టణ, గ్రామీణ సిఐలు కర్ణాకర్ రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సజావుగా మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం



మంథని,మార్చి31 (మనం న్యూస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని కార్యాలయంలో మంగళవారం జరిగిన 88వ సర్వ సభ్య సమావేశం సజావుగా జరిగింది.సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న,మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్,టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సంఘ మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,మాజీ ఎంపిపి కొండ శంకర్,మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్,సంఘ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి,కెడిసిసి బ్యాంకు మేనేజర్ కె.ఉదయశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ మాజీ డైరెక్టర్లు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగిశీచారు.ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. అలాగే సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమివ్వడం తో పాటు సభ్యుల సూచనలను తీసుకున్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మి,ఎల్లంకి వంశీధర్,సర్పంచు ఆర్ల.నాగరాజు, పోచయ్య,గుడిసె గట్టయ్య,గట్టయ్య, సంఘ మాజీ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, మాచిడి రాజుగౌడ్, పెద్దిరాజు ప్రభాకర్, రావికటీటి సతీష్ కుమార్,కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, రామడుగు మారుతి, గోటికార్ కిషన్,గుండా పాపారావు,పర్వవేన మోహన్,ఎరుకల ప్రవీణ్,అయిలి శ్రీనివాస్,ఊట్ల అనిల్, డిగంబర్,మంథని లక్ష్మణ్,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకం సంబరాలు




మంథని మార్చి31 (మనం న్యూస్) : టిజిఎస్ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుండి 290 కోట్ల మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి పదివేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మంథని బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి మహిళలకు ఎంతో ఆర్థికంగా లబ్ది చేకూరే విధంగా చేశారన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ప్రభుత్వం ఆర్టీసీకి రూ.10000 కోట్ల రూపాయలు చెల్లించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మేంబర్ మంథని సురేష్,ఎలక్ట్రిసిటీ మేంబర్ శశభూషణ్ కాశే,మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్,13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్రవంతి,పదో వార్డ్ కౌన్సిలర్ రాజు, ఆర్టీసీ సిబ్బంది,అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి



పెద్దపల్లి, మార్చి 31 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో జరగబోయే మహనీయుల జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్యనిర్వహణ పై సమావేశాన్ని అదనపు కలెక్టర్ డి వేణు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ.. ఏప్రిల్ 5న డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రను, వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారంలో భాగంగా కరపత్రాలు, గోడ పత్రికల ముద్రణతో పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల, ప్రతినిధులు, మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ,మండల రవీందర్, వివిధ దళిత కుల సంఘాల నాయకులు, సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షంషీర్ నగర్ ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం



బెల్లంపల్లి, మార్చి 31, (మనం న్యూస్ ) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో షంషీర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ పి. సుచరిత ప్రారంభించగా, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ పర్యవేక్షించారు. శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఆర్. ప్రియదర్శిని, పీడియాట్రిషన్ డాక్టర్ పి. విక్రమ్, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రాజు యాదవ్, కంటి వైద్యురాలు డాక్టర్ రాశినీ, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ వాసుదేవరెడ్డి, డెంటల్ వైద్యుడు డాక్టర్ సాబిర్ తదితరులు పాల్గొని రోగులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణ సాధ్యమని తెలిపారు. అలాగే బీపీ, షుగర్ వంటి అసంక్రమణ వ్యాధుల నివారణకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించడంతో పాటు గ్రామపంచాయతీ సహకారంతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీవనశైలి మార్పులతో వచ్చే వ్యాధులను దూరం చేసుకోవడానికి యోగా, వ్యాయామం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేవీకే బెల్లంపల్లి ఆధ్వర్యంలో పంట మార్పిడిపైన అవగాహన సదస్సు

బెల్లంపల్లి, మార్చి 31,(మనం న్యూస్) : కన్నాల రైతు వేదికలో మంగళవారం రైతులకు పంటల విభిన్నీకరణపై అవగాహన కార్యక్రమాన్ని కేవీకే బెల్లంపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమ సమన్వయకర్త డా. ఎం. ప్రసూన రైతులకు పంటల మార్పిడి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా, వాతావరణ మార్పులు మరియు మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పలు పంటలను సాగు చేయడం ద్వారా రైతులు లాభాలను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రవేత్త డా. ఎన్. మహేష్ జిల్లాలో పంటల మార్పిడి కి అనువైన ప్రత్యామ్నాయ పంటలు మరియు వాటి సాగు పద్ధతుల (ప్యాకేజ్ ఆఫ్ ప్రాక్టీసెస్) గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. అదనంగా, డా. యు. శ్రావంతి ఆయిల్ పామ్ సాగులో అనుసరించాల్సిన నిర్వహణ పద్ధతులను వివరించి, రైతులు ఈ పంట ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ప్రేమ్ కుమార్, ఫర్హీన్, ఉద్యానవన శాఖ అధికారి అర్చన , వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పంట మార్పిడి పైన తమ అనుభవాలను పంచుకుంటూ, మార్కెటింగ్ సమస్యలు, విత్తనాల లభ్యత వంటి అంశాలను అధిగమిస్తే పంట మార్పిడి చేయొచ్చు అని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం రైతులకు పంటల విభిన్నీకరణపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, వారి ఆదాయాన్ని పెంచుకునేందుకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.



## మూడు లక్షల ఎల్ఓసి మంజూరు



మంథని మార్చి31 (మనం న్యూస్) మంథని మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన అరిపెల్లి ప్రసాద్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సహాయం కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రసాద్ కు మూడు లక్షల ఎల్ఓసి ని మంజూరు చేపించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.మూడు లక్షల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రసాద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని,మార్చి31 (మనం న్యూస్): మంథని నియోజకవర్గానికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మరోసారి నియామకం అయ్యారు.తన పై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యతకి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటాననీ,తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు,ప్రతి ఒక్కరికి పేరు పేరు నా సునీల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని,రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని మంథని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తానని సునీల్ రెడ్డి అన్నారు.

## తాడికల్‌లో పశువుల గాలికుంట వ్యాధి టీకాలు



శంకరపట్నం మార్చి 31 (మనం న్యూస్) : తాడికల్ గ్రామంలో మంగళవారం రోజున పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండలం పశువైద్యఅధికారి మాధవ రెడ్డి,తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత – తిరుపతి గోపాలమిత్ర బుద్ధార్తి సంపత్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణకు కరాటే.. ఎంతో అవసరం..!



గంగాధర, మార్చి 31, ( మనం న్యూస్ ): ఆకతాయిలు, పోకిరీల ఆగడాలు, వేధింపులు, అత్యాచారాల నుంచి తమను తాము రక్షించుకోవడానికి బాలికల ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో అవసరమని గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో కరాటే బెల్ట్ టెస్ట్ ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అమ్మాయిలకు ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని, ప్రతి అమ్మాయి కరాటే నేర్చుకోవడం వలన ఆత్మస్థైర్యం, ఏకాగ్రత పెంపొందుతాయని అన్నారు. ఈ యొక్క కరాటే పోటీ పరీక్షలో సుమారు 90 నుంచి 100 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయి బెల్టులను, సర్టిఫికెట్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కే . వసంత కుమార్, కరాటే శిక్షకులు పుల్లూరి శ్రీనివాస్, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ పి. లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంత రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎన్. నర్సింగరావు పాల్గొన్నారు.

## అంకుషావలీ సేవలు ప్రశంసనీయం




కరీంనగర్ స్పోర్ట్స్ మార్చి 31 (మనం న్యూస్) : పోలీస్ శాఖలో వివిధ హోదాలో 35 సంవత్సరాల పాటు సేవలందించిన ఏఆర్ ఎస్సైగా సేవలందించిన మహ్మద్ అంకుషావలీ సేవలు ప్రశంసనీయమని అదనపు డీసీపీ వెంకటరమణ తెలిపారు. కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం అంకుషావలీ ఉద్యోగ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరి అధిక శాతం హెడ్ క్వార్టర్ గెస్ట్ హౌస్ లో నిధులు నిర్వర్తించడం విశేషం అన్నారు. జిల్లాలోని ఉన్నత అధికారులతో సంయమనంతో మెలిగి వారిచే మెప్పు పొందినట్లు తెలిపారు. మితస్వభావి, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో వృత్తిని నిర్వర్తించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అంకుషావలీ మాట్లాడుతూ తన తండ్రి సోదరుడు పోలీసు ఉద్యోగులు సేవలందించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యూనిఫామ్ సర్వీస్ లోకి తాను వచ్చినట్లు చెప్పారు. అనేక కష్టాలు ఎదుర్కొని తనకి ఇష్టమైన పోలీస్ శాఖలో చేరి సంతోషంగా ఈరోజు పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ పోలీస్ శాఖకు గౌరవం తెచ్చేలా తన విధి నిర్వహణ ను చివరి రోజు వరకు నిర్వర్తించినట్లు తెలిపారు. తన సర్వీస్ విజయవంతంగా పూర్తి చేయడంలో అధికారులతో పాటు తన కుటుంబీకులు జైనాబీ, జీషన్ అలీ, ఆఫ్రీన్, రియాజ్ అలీలు సహకారం మరువలేనిది అన్నారు. అనంతరం పోలీస్ అధికారులతో పాటు అంకుషావలీ కుటుంబ సభ్యులు జ్ఞాపికలు అందజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తదుపరి పోలీస్ బ్యాండ్ తో పోలీసు వాహనంలో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్ జీ తో పాటు మహ్మద్ కరీం, మహ్మద్ మన్నాన్,మహ్మద్ అఫ్సర్, మహ్మద్ రాజ్ మహ్మద్, షేక్ అఫ్జల్, మహ్మద్ అంకూస్, మున్ను, షాగిల్ లు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన వొడితల ప్రణవ్



హుజురాబాద్, మార్చి 31 (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. హుజురాబాద్ డిపో పరిధిలో బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటికే బేతిగల్ టు కరీంనగర్, మల్రెడ్డిపల్లిగూడెం నుండి హైదరాబాద్, జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, గుడూరి స్వామి రెడ్డి, నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచి పోయిన డ్రైన్ నిర్మాణం పనులు



కాసిపేట, మార్చి 31(మనంన్యూస్) సింగరేణి పరివాహక గ్రామాల అభివృద్ధి, మౌలిక సమస్యల పరిష్కారం కోసం మంజూరైన ప్రత్యేక నిధులతో చేపట్టిన పనులు అసంపూర్తిగా వదిలీ వేయడంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు అంటున్నారు.కాసిపేట మండల కేంద్రం లో సైడ్ డ్రైన్ నిర్మాణం కోసం సింగరేణి యాజమాన్యం రూ, 10 లక్షలు ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో నగురారావు స్వామి ఇంటి సమీపం నుండి దాసరి రామ్ చందర్ ఇంటి మీదుగా ప్రతాప్ ఇంటి వరకు దాదాపు 280 మీటర్లు సైడ్ డ్రైన్ నిర్మాణం పనులు చేపట్టారు. వర్షాకాలం వరద నీరు, మురుగు నీరు రోడ్ల పైకి చేరి వాహనాలు,ప్రజల రాక పోకలకు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు స్థానికుల కోరిక మేరకు అధికారులు నిధులు మంజూరు చేసినట్టు తెలియచేశారు. అయితే పనులు చేజిక్కించుకున్న గుత్తేదారు, బన్న ఆశాలు ఇంటి నుండి దాసరి రామచందర్ మీదుగా దాదాపు 150 మీటర్లు నిర్మాణం పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ పనులు వదిలేసి, ఆ తర్వాత డ్రైన్ నిర్మాణం చేశారు. రెండు నెలలుగా పనులు నిలిపి వేయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైన్ నిండుకుని ఇళ్లల్లోకి బారీగా వరద నీరు చేరుకుందని, దాంతో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని స్థానికులు అన్నారు.అభివృద్ధి పనులతో సమస్యలు తొలగి పోవాలి కానీ కొత్త ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మిగులు పనులు పూర్తి చేసేందుకు,సదరు గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంస్థ ఆస్తులను కాపాడిన మహిళా కార్మికురాలు

## శ్రీలతను అభినందించిన జిఎం రాధాకృష్ణ

మందమర్రి , మార్చ్ 31 : (మనం న్యూస్) కేకేఓసీలో విలువైన సంస్థ సామాగ్రిని దొంగతనం నుంచి కాపాడిన మహిళా కార్మికురాలు బేస్ వర్క్ షాప్ జనరల్ అసిస్టెంట్ యం. శ్రీలతను ప్రశంసా పత్రం తో జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అభినందించారు. కేకే ఓసి బేస్ వర్క్ షాప్ లో మొదటి షిఫ్ట్ లో విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్న ఒక వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండగా గమనించిన శ్రీలత దొంగను పట్టుకుని పై అధికారులకు సమాచారం అందించింది. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి దొంగతనం జరగకుండా రక్షించబడిందని అన్నారు. అంకితభావంతో పనిచేసిన శ్రీలతను కార్మికులందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిఎం రాధాకృష్ణ ఆమెను కొనియాడారు. అత్యంత అప్రమత్తతతో, నిజాయితీ ప్రదర్శించిన జనరల్ అసిస్టెంట్ యం. శ్రీలతను జి యం ఎన్. రాధ కృష్ణ తన కార్యాలయంలో ఆమెకు “ప్రశంసా పత్రం” అందజేసి అభినందించారు. విధుల్లో జాగృతతో ఉండి సంస్థ ఆస్తులను కాపాడడంలో ప్రతి ఒక్కరూ



బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిం. యం రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం..కన్నీళ్ల మధ్య వెలిగిన మనసులు





మేడిపల్లి మార్చి 31 (మనం న్యూస్): మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాద సంఘటన ప్రతి ఒక్కరిని కలిచివేసింది. గ్రామానికి చెందిన నేతి మారుతి కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముగ్గురు చిన్నారులకు తండ్రిగా, కుటుంబానికి ఆధారంగా ఉన్న మారుతి మరణం గ్రామమంతటిని శోకసంద్రంలో ముంచెత్తింది. అయితే, ఈ విషాద సమయంలో కట్లకుంట గ్రామ ప్రజలు చూపించిన మానవత్వం నిజంగా మనసులను హత్తుకుంది. “మనిషికి మనిషి తోడైతేనే జీవితం నిలుస్తుంది” అనే మాటకు అక్షరార్థం చూపిస్తూ గ్రామంలోని కొందరు ఒక్కటయ్యారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ సహాయం అందించారు. గ్రామం ఒక్కటైంది... మానవత్వం పరిమళించింది కన్నీటి మధ్య చేతులు కలిపిన గ్రామ పౌరులు బాధను పంచుకునేందుకు ముందుకొచ్చారు. ఆర్థికంగా సహాయం చేస్తూ మారుతి కుటుంబానికి భరోసా కల్పించారు.

కట్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారు రూ. పదివేల ఏడు వందలు, కట్లకుంట ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ) రూ. ఐదు వేలు, మండల బిఆర్ఎస్ నాయకులు ఖ్యాతం సత్తిరెడ్డి (దేశాయిపేట్) రూ. రెండు వేలు, సురేందర్ రావు (ఈదుల లింగంపేట్) రూ. రెండు వేలు, వల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రవి రూ. రెండు వేలు, కట్లకుంట గ్రామ మాజీ ఎంపిటిసి పన్నాల లావణ్య -- రాజేశ్వర్ రెడ్డిలు రూ. రెండు వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు హనుమసాగర్, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్, ఉపాధ్యాయులు వైకుంఠం, ఎం. రాజశేఖర్, సంతోష్, గోపి కృష్ణ, హిమమ్, శాంత, మాధురి, బిఆర్ఎస్ నాయకులు మూగల నరేందర్, దార రవి, నూతిపెల్లి నరేష్, ఎస్సీ కాలనీ విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల పర్యటన

కాసిపేట, మార్చి 31(మనం న్యూస్)కాసిపేట మండలం చిన్న ధర్మారం,కాసిపేట,ముత్యంపల్లి గ్రామ పంచాయతీ కేంద్రాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారి భాగ్యవతి పర్యటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జరుగుతున్న పనులు, కార్యాలయాల్లో రికార్డ్ లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లకు గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, వేసవి కాలం లో ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రజాపాలన 99 రోజుల్లో బాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాల్లో ఏప్రిల్ 2న గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. ఆయా పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లకు సమాచారం ఇచ్చి సభలు జరిగేలా చూడాలని, ప్రజలు హాజరయ్యేలా అవసరమగు చర్యలు తీసుకుని వాటిని విజయవంతం చేయాలని కోరారు. మొదటి సారిగా పంచాయతీ ల పర్యటనకు వచ్చిన ప్రత్యేక అధికారి భాగ్యవతి ను సర్పంచ్ లు శాలువాతో సన్మానించారు. స్పెషల్ ఆఫీసర్ వెంట మండల పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ,ఆయా పంచాయతీ ల సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సుల్తానాబాద్ బార్ అసోసియేషన్



సుల్తానాబాద్ మార్చి 31 (మనం న్యూస్): సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి భవాని, పోక్సో కోర్టు న్యాయమూర్తి స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజుల, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ లను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి లు ఉన్నారు.

# మహాలక్ష్మి పథకం విజయోత్సవ కార్యక్రమం



సైదాపూర్ మార్చి 31(మనం న్యూస్) : సైదాపూర్ :-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం లో భాగంగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అధ్యక్షతన మహాలక్ష్మి పథకం విజయోత్సవ కార్యక్రమం కొత్త బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. డీపీఎం కరుణాకర్, సర్పంచ్ మునిగంటి సప్న- సంతోష్, మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్యారాణి, ఏపీఎం సి హెచ్ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధులు కేటాయించాలి

జైపూర్,మార్చి:31(మనం న్యూస్) : జైపూర్ గ్రామపంచాయతీకి నిధులు కేటాయించి,అభివృద్ధికి సహకరించారని మంత్రి వివేక్ ని సర్పంచ్ కూన భాస్కర్ కోరారు.మంగళవారం స్థానిక నాయకులతో కలిసి మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. గ్రామంలోని సమస్యలను, చేపట్టవలసిన అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రోడ్లు ,త్రాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను, అలాగే పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులు,కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు.సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని, నిధులు కేటాయిస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారని సర్పంచ్ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి శ్రవణ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, అంబల్ల సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

**-జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు**

**-డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క మల్లు**

పెద్దపల్లి మార్చి 31 (మనం ప్రతినిధి): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక అదనపు సంస్థల కలెక్టర్ జె. అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ మంత్రి వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామ సభ ముఖ్యమంత్రి సందేశం తో ప్రారంభించాలని అన్నారు. ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామంలో చదివి వినిపించాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించాలని అన్నారు.

జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం , ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమం తో పాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుంది అనే భావన ప్రజలలో వచ్చేలా అధికారులు పని చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.

సీఎస్ కే.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ ప్రోగ్రాం కు మంచి స్పందన వచ్చిందని, అదే స్పూర్తితో ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభలో నూతన సాగు పద్ధతులు, పంట మార్పిడి విధానం, యూరియా వాడకం తగ్గించడం, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభ నిర్వహణకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభ తరహాలో మున్సిపాలిటీలలో వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వార్డు సభలను పూర్తిస్థాయిలో రికార్డు చేసే ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని సిఎస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# అకాల వర్షం రైతులపై మోత

మేడిపల్లి మార్చి 31 (మనం న్యూస్): భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. చేతికి అందిన వరి, నువ్వుల పంటలు పూర్తిగా నేలపాలు కాగా, మామిడి తోటల్లో కాయలు రాలిపోయి రైతులు భారీగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో భీమారం ఏవో కీర్తి కుమారి, క్లస్టర్ ఏఈఓ సురేందర్ నాయక్ ఘటనాస్థలాన్ని సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నష్టంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో వల్లంపల్లి సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోపిడి మహిపాల్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజారెడ్డి, జలంధర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి



మంథని మార్చి31 (మనం న్యూస్) : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని పదవి విరమణ చేసే లోపు విధి నిర్వహణలో చేసిన పనులు తమకు చిరకాలం గుర్తుండే విధంగా చూసుకోవాలని నీటిపారుదల శాఖ మంథని ఈఈ హరి ప్రసాద్ అన్నారు. మంగళవారం మంథని నీటిపారుదల శాఖ ఉద్యోగి పెండ్రీ ప్రభాకర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి నీటిపారుల శాఖలో చేసిన సేవలు చిరస్మరణీయమని రైతులకు అన్నివేళలా సాగునీటిని అందించే క్రమంలో ప్రభాకర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ప్రభాకర్ రెడ్డిని స్పూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు విధి నిర్వహణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల తో పాటు కుటుంబ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సుజాత దంపతులను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ, మాజీ ఎంపీటీసీ వ్యాపారవేత్త శీలం జనార్దన్ రెడ్డి, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎఎంఎస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుక సత్తి రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీపీ కొండా శంకర్, రిటైర్ ఈఈ బలరామయ్య, డిఈ లు రమేష్ బాబు, రవి, రఫీ తో పాటు పలువురు ఏఈ లు నీటిపారుదల సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకై ప్రజా ప్రతినిధులతో సమావేశం

మందమర్రి, మార్చ్ 31 :(మనం న్యూస్ ) మంగళవారం మందమర్రి ఎమ్మార్వో కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ప్రజా ప్రతినిధులతో తాహసీల్దార్ సతీష్ కుమార్ అవగాహన సమావేశం నిర్వహించారు. మందమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ -2026 కార్యక్రమానికి సంబంధించి మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సమావేశంలో వివరాలు తెలియజేశారు. మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపును తప్పనిసరిగా సరిచూసుకుని, బూత్ లెవల్ ఆఫీసర్ (బీూా)కు ఎన్యూమరేటర్ ఫారంలో పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయిలో సహాయకులుగా పని చేయడానికి బూత్ లెవల్ ఏజెంట్లు (బీూా)ను నియమిస్తామని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# నకిలీ లెటర్ ప్యాడ్‌లతో అరాచకాలు

**- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు..!**



జమ్మికుంట, మార్చి 31 (మనం న్యూస్): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పింగిలి రాకేశ్ కాంగ్రెస్ పార్టీ ముసుగులో తనను తాను తెలంగాణ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శిగా చెప్పుకుంటూ, నకిలీ లెటర్ ప్యాడ్‌లు సృష్టించి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపించారు.ప్రధాన నాయకులతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో ప్రదర్శిస్తూ, తనకు ఉన్నత స్థాయి రాజకీయ పలుకుబడి ఉందని నమ్మిస్తూ రాకేశ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని నమ్మబలికి, పేద ప్రజల నుండి భారీగా నగదు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు.గతంలో కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో అక్రమ వసూళ్లపై బాధితులు ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులు విచారణ నిమిత్తం కోరపల్లి గ్రామ పంచాయతీని సందర్శించినట్లు చెప్పారు. ఇందిరమ్మ కమిటీలోని ఐదుగురు సభ్యులను ఉండగా విచారణకు నలుగురు సభ్యులు హాజరయ్యారని అధికారుల ఎదుట తన బాగోతం బయటపడుతుందనే భయంతో రాకేశ్ విచారణకు హాజరు కాలేదని అన్నారు.అవినీతి పరుడైన రాకేశ్ వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తోందని, తక్షణమే అతడిని పార్టీ నుండి బహిష్కరించాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు.

**అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు నిరూపిస్తే ఎలాంటి చర్యకైనా సిద్ధం**

**- పింగిలి రాకేష్ సవాల్**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సర్పంచ్ కందికట్ల మధుసూదన్ ఏకపక్ష వ్యవహారాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు తనపై అసత్య ఆరోపణలు చేయిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివాలయానికి సంబంధించిన ఆలయ కమిటీ ఏర్పాటు విషయంలో దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటి నుండి సర్పంచ్ కందికట్ల మధుసూదన్ కక్ష పెంచుకుని తనను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ లెటర్ ప్యాడ్ వాడుతున్నానని చేస్తున్న ఆరోపణలు అసత్యమని, నిజంగా అలాంటిదే ఉంటే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తనపై తప్పుడు ప్రచారం చేయడం వెనుక సర్పంచ్ అక్రమాలు బయటపడతాయనే భయం ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనపై చేస్తున్న ఆరోపణలను ఖండించిన రాకేష్,"నేను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే గ్రామస్తులు తీసుకునే ఎలాంటి చర్యకైనా సిద్ధం" అని స్పష్టం చేశారు. అధికారులు గ్రామానికి వచ్చిన సమయంలో తాను పారిపోయానని చెప్పడం అబద్ధమని, ఎంపీడీవో అనుమతితోనే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసేందుకు హైదరాబాద్ వెళ్ళినట్లు చెప్పారు. అది కూడా లబ్ధిదారులకు రావలసిన బకాయిల గురించి మాట్లాడేందుకేనని అన్నారు. సర్పంచ్ కందికట్ల మధుసూదన్ జీవిత చరిత్ర ఏంటో, తన జీవిత చరిత్ర ఏంటో గ్రామ ప్రజలకు తెలుసని, ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. "నేను ఎలాంటి తప్పు చేయలేదని శివాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని నువ్వు కూడా అదే విధంగా ప్రమాణం చేయడానికి సిద్ధమా..?" అంటూ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ కు పింగిలి రాకేష్ సవాల్ విసిరారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

సైదాపూర్ మార్చి 31(మనం న్యూస్) : సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామం లో విశ్వబ్రాహ్మణ( విశ్వ కర్మ )కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ పోతారాజు బబిత- శ్రీనివాస్ తో ఏ ఈ మజీద్ హుస్సేన్ ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిధుల నుండి రూ 12 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టబడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె బబిత మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ప్రజలకు మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు జక్కోజు బిక్షపతి, పాపయ్య, రామ్మూర్తి, వార్డు సభ్యులు సుదర్శన చారి, కాశావేణి రవీందర్, పోతారాజు లక్ష్మణ్, చింతము యాదగిరి, కుమారస్వామి, పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ ఉత్తమ సేవలు అందించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**






రాజన్న సిరిసిల్ల, మార్చి 31(మనం ప్రతినిధి ) :సిరిసిల్ల నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులందరికీ అభినందనలు తెలియజేసారు. బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు,కరెంట్ బిల్లులు,రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇచ్చేందుకు మరోసారి టెండర్లు పిలువాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్ లు,వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త చెరువులో మరమ్మత్తు పనులు వేగంగా చేయించాలని, ప్రజలు, పిల్లలు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని, ఏబీసీ కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సిరిసిల్ల ఖ్యాతి చాటేలా రగుడు జంక్షన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వినియోగంలోకి రానున్నదని వెల్లడించారు. అమృత్ పథకం కింద తాగునీటి సమస్యకు పరిష్కారం రానున్నదని వివరించారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతర కృషి




చిగురుమామిడి: మార్చి 31 (మనం న్యూస్) : రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని,సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి దుమాల వనజ తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభ సర్వసభ్య సమావేశం సీఈఓ కాటం నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని,రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న యూరియా యాప్ లలో కాకుండా షాపులలో విక్రయించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.యాప్ లో యూరియా బుకింగ్ తో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.రైతులు తీసుకున్న క్రాప్ లోన్ కు అసలుతోపాటు వడ్డీ పూర్తిగా కట్టాలంటూ బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలా కాకుండా కేవలం వడ్డీ కట్టించుకుని లోన్ రెన్యువల్ చేసేలా జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చిట్టుమల్ల శ్రీనివాస్ కోరారు.ఇందుర్తి గ్రామానికి చెందిన యువరైతు చెప్యాల సంతోష్ గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘంలో కేవలం ఎరువులు,విత్తనాలు మాత్రమే విక్రయిస్తున్నారని, పురుగుల మందులను సైతం విక్రయిస్తే సహకార సంఘం అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా ఎదుగుతారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం తరపున సహకార సంఘాల ఆధ్వర్యంలో పురుగుల మందులను సైతం విక్రయిస్తే రైతులకు నాణ్యమైన మందులు లభించే అవకాశం ఉంటుందని,రైతులు ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల్లో కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు.జీలుగు విత్తనాలు రాక గతంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వీలైనంత త్వరగా జీలుగు విత్తనాలు తీసుకువచ్చేలా అధికారులు చొరవ చూపాలని కోరారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ తరపున రైస్ మిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు వివరించారు.స్వల్పకాలిక,దీర్ఘకాలిక,తదితర వివరాలను సీఈఓ నరసయ్య సభలో చదివి వినిపించారు.ఈ సమావేశంలో సహకార సంఘం ఉద్యోగులు చేపూరి కుమారస్వామి, పోతరవేణి శ్రీనివాస్,పోతరవేణి లింగయ్య,గందె పవన్,రైతులు పాల్గొన్నారు.



# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు

పెద్దపల్లి టౌన్ మార్చి 31 (మనం న్యూస్): పెద్దపల్లి స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఈ కార్యకమానికి విచ్చేసి



విద్యార్థులను ఉద్దేశించి సోషల్ మీడియాకు ప్రభావితం కావద్దని తెలియజేశారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించి రాణించాలని తెలియజేశారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు, ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిభిరంలో పాల్గొన్న వాలంటీర్లకు పెద్దపల్లి ఏ సి పి గజ్జి కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికపై సమావేశం

వేమనపల్లి, మార్చి 31,(మనం న్యూస్) : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తో ఎంపీడీవో కుమారస్వామి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" పై గ్రామ



పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2 న గ్రామ పంచాయతీ లో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ గేయాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించాలని ఆదేశించారు. ఇట్టి గ్రామ సభల్లో ప్రభుత్వ సంక్షేమ పతకాల వివరాలను శాఖల వారిగా ప్రజలకు వివరించాలని, లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలి అని తెలిపినారు. గ్రామ సభల్లో తగిన ఏర్పాట్లు చేయాలని సభలకు వచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేష్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం

జమ్మికుంట, మార్చి 31 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసిన నలుగురు పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన



ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... ప్రజల ఆయురారోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడే వ్యక్తులలో పారిశుద్ధ్య కార్మికులు ఒకరని, వారు ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముందుంటారన్నారు. ఉద్యోగి పదవి విరమణ పొందుతున్నాడు అంటే వారు సలహాలు ఇచ్చే స్థాయికి ఉన్నారని అన్నారు. అలాంటి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఎటువంటి సమస్యలు ఉన్న కులంకుశంగా తమ వద్దకు రావచ్చని వారి సలహాలు మాకు ఎంతగానో అవసరమని అన్నారు. కార్మికులకు సి పీ ఎస్ వంటి సమస్యలు ఇప్పటివరకు పూర్తి చేశానని తాను ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు రావచ్చు అని, ఇప్పుడున్న పాలకవర్గంకు తమ సలహాలు సూచనలు అవసరమని వారు అన్నారు. అనంతరం నలుగురు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి, వికాస్ ఎ ఈ , సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగోరి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మార్చ్ 31 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ఇటీవలే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాల్సిందిగా కృష్ణారావు నరేందర్ రెడ్డి ని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణరావు పేర్కొన్నారు.



# శివాంజనేయ సన్నిధిలో బోర్వెల్ ఏర్పాటు

బెల్లంపల్లి, మార్చ్ 31, (మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల ఫ్లైఓవర్ సమీపంలోని శ్రీ పంచముఖి శివాంజనేయ విగ్రహ ప్రాంగణంలో మంగళవారం బోర్వెల్ ఏర్పాటు చేశారు. సందర్భంగా కన్నాల గ్రామ సర్పంచ్ నాతారి మల్లమ్మ స్విచ్ వేసి బోర్వెల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ




కన్వీనర్ నాతారి స్వామి, టీపీసీసీ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్, 2 వార్డ్ కౌన్సిలర్ వంశీకృష్ణ, ఆలే కమిటీ సభ్యులు చిలువేరు సత్యనారాయణ, డికొండ రాజలింగు, సాంబమూర్తి, మూర్యారి చంద్రయ్య, శంకర్, చింతపండు శ్రీనివాస్, ఆసంపల్లి నరసయ్య, మూర్తి, సమ్మిరెడ్డి, గుమ్ముల శ్యామ్, జంగంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి టౌన్ మార్చి 31 (మనం న్యూస్) : పెద్దపల్లి మండలంలోని రాంపల్లి వద్ద నిర్మించిన పెద్దపల్లి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రతిరోజు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతూ ఆ కలని వాసులు డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఎండి షాబిర్ పాష, కోశాధికారి సతీష్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, సతీష్ రాధ, సువర్ణ తదితరులు ఉన్నారు.




# మహిళలకు ఉపాధి మార్గ శిక్షణ పత్రాల ప్రధానం

జైపూర్, మార్చి :31 (మనం న్యూస్) : జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపిలో ఉచిత వృత్తి విద్య కోర్సులలో శిక్షణ పొందిన 40 మంది మహిళలకు మంగళవారం ఉపాధిమార్గ శిక్షణ పత్రాలను సింగరేణి సేవా సమితి, ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. ప్రభావిత గ్రామాల మహిళలకు, ఉద్యోగుల సతీమణులకు స్వయం ఉపాధి మార్గాలు కల్పించడంతో పాటు వృత్తి నైపుణ్యం పెంచే లక్ష్యంతో సింగరేణి సేవా సమితి ప్రతి



ఏటా పలు ఉచిత వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తోందని ప్లాంట్ అధికారులు తెలిపారు. శిక్షణ పూర్తయినవారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించడం సంస్థ సంప్రదాయమని అదే క్రమంగా పేర్కొన్నారు. ఇటీవల ఉచిత కంప్యూటర్ డి.టి.పి. కోర్సును విజయవంతంగా శిక్షణ అందించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ మదర్ హ్యూమన్ యూత్ సొసైటి సహకారంతో సర్టిఫికెట్ల ప్రదానం కార్యక్రమం జరిగిందన్నారు. ఈ శిక్షణ మహిళలకు కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తూ, స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శివకుమారి , సేవా( సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోసియేషన్ ) అధ్యక్షురాలు ఆశా కిరణ్ రావు, గౌరవ అతిథులుగా ఏఐటియుసి పిట్ సెక్రెటరీ శ సి హెచ్ సత్యనారాయణ , సీఎంఓఏఐ ప్రెసిడెంట్ సతీమణి డి నిలిమా పంతులా , డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, డాక్టర్ బి. జానకి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, అరుణ సీనియర్ అసిస్టంట్ , కంప్యూటర్ శిక్షకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాతకు తీరని నష్టం



కోరుట్ల మార్చి 31 (మనం న్యూస్) : భారీ పూతలతో మామిడి రైతులను ఆనందానికి గురిచేసిన మామిడి చెట్లు కొన్ని రోజులకే మూగపూతతో పాటు ఇతర పూతల కూడా వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక పూర్తిగా చెట్టు నుండి విడిపోవడంతో భారీ ఆశలు పెట్టుకున్న రైతులకు తీవ్ర నిరాశే నెలకొంది. వందకు 20 శాతం ఖాతా మిగిలి ఉండడంతో కనీసం ట్రాక్టర్, ఖర్చులు, మందుల ఖర్చు వెళుతుందన్న దిగాలుతో ఉన్న పంటను ఎంతో జాగ్రత్తగా చూసుకున్న రైతులకు సోమవారం రాత్రి వీచిన గాలికి దుమారాలకు అందులో నుండి కాస్త సగానికి పైబడి నేలరాలడంతో మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్లు తీవ్ర నిరాశ నిస్పృహలతో అనేక చోట్ల రైతుల అరణ్య రోదనలు ప్రభుత్వం గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలని అనేక చోట్ల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మామిడి రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారయింది దానికి తోడునేలమట్టమైన వరి పొలాలను కూడా స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. సోమవారం రాత్రి కురిసిన భారీ గాలి వానలకు వరి పంట నేలమట్టమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ వో) నాగమణి, ఏఈఓ (ఎఈవో) లతో కలిసి ఏకీన్ పూర్ పరిధిలోని దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల కలిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో వర్షం పడటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, ఏకీన్ పూర్ 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శేఖర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి, అలాగే రైతులు కల్లెం రవి, మిట్టపెల్లి భూమారెడ్డి, మామిడి మల్లేశం, లక్పతి రెడ్డి, మ్యాదరి లక్ష్మన్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇల్లెందుల శ్రీధర్, పుటుకపు లింగం, ఎర్ర భూమయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



సుల్తానాబాద్, మార్చి 31(మనం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ అన్నారు, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని పాత జెండా వద్ద మంగళవారం రాత్రి వాహనాల తనికి నిర్వహించారు. ఈ సందర్భం గా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించి పేపర్స్ ఉండాలని, లేకుంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం

సైదాపూర్ మార్చి 31(మనం న్యూస్) : సైదాపూర్ మండలంలోని మహిళా సంఘ భవనాన స్లాబ్ నిర్మాణం గ్రామ సర్పంచ్ మునిగంటి సప్న - సంతోష్, ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మునిగంటి సప్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మహిళా సంఘాలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేయగా, మంగళవారం స్లాబ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. ఎంపీడీవో యాదగిరి, ఏ ఈ మజీద్ హుస్సేన్, ఎంపీవో బషీరుద్దీన్, ఏపిఎం సిహెచ్ తిరుపతి, మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వేముల సాయికుమార్, వార్డు సభ్యులు బండారి భరత్, సీసీ దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య, వివో ఏ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా శ్రీ సరస్వతి శిశు మందిర్ స్నాతకోత్సవం



కోరుట్ల మార్చి 31 (మనం న్యూస్) : మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా తెలంగాణ రాష్ట్రంలో అనేక శ్రీ సంస్కృతి పాఠశాలలు విద్యార్థులకు సేవలందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు బాగుండేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న విషయం తెలిసింది. ఈ క్రమంలో మన పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిరం లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్నాతకోత్సవం (కన్వెన్షన్) కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యూకేజీ పిల్లలు వారి వారి తరహాలో దేశభక్తి గేయాలు , భక్తి గీతాలు, చదువులకు సంబంధించిన స్కిట్లు వివిధ రకాలుగా నృత్యాలతో అలరించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాల లో చదవడం వల్ల వారి పిల్లలకు మన దేశ సంస్కృతి సంప్రదాయం దేశ భక్తి దైవ భక్తులు అలవడడం కాకుండా చదువుల్లో కూడా ఎంతో నేర్చుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థులు అయిన ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ కట్కం జగదీశ్వర్ డాక్టర్ అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వారు ఉన్న మంచి స్థితికి కారణం శిశు మందిరం లో విద్యాబుద్ధులు నేర్చుకున్న కారణం చాలా ముఖ్యమైనదని మంగళవారం చదువుకున్న పాఠశాలకు ముఖ్య అతిథులుగా రావడం చాలా ఆనందంగా ఉందని పాఠశాలకు ఎల్లప్పుడూ తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం పోషకులు పాల్గొన్నారు.

## సారంగపల్లి రేషన్ డీలర్ షిప్ రద్దు చేయాలి




మందమర్రి, మార్చ్ 31 : (మనం న్యూస్ ) సారంగపల్లి రేషన్ డీలర్ రేషన్ సక్రమంగా అందివ్వడం లేదని వెంటనే డీలర్ షిప్ రద్దుచేసి అర్హులైన స్థానికులకు డీలర్ షిప్ ను కేటాయించాలని ఐదు గ్రామపంచాయతీల ప్రజలు మందమర్రి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. సారంగపెల్లి, శంకర్ పెల్లి గ్రామపంచాయతీలు దుబ్బపల్లి, తుర్కపల్లి సర్రోన్పల్లి గ్రామాలకు ఒక్కరే రేషన్ డీలర్ ఉన్నారని పేర్కొన్నారు. రేషన్ డీలర్షిప్ ఒకరి పేరుపై ఉండగా మరొకరు రేషన్ పోస్తున్నారని ఎప్పుడు కూడా సక్రమంగా అందివ్వడం లేదని వినతిపత్రం లో వాపోయారు. నెలలో మూడు లేదా నాలుగు రోజులు మాత్రమే రేషన్ అందిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పై ఆధారపడి జీవనం సాగించే అనేక కుటుంబాలు ఉన్నాయని అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే నిర్ణయం తీసుకొని మాకు న్యాయం చేయాలని ఐదు గ్రామాల ప్రజలు సంతకాలు చేసి వినతి పత్రం సమర్పించారు.

## ఓదెల మల్లన్న దేవాలయ ధర్మకర్త కొండ శ్రీనివాస్‌కు పితృవియోగం

కాల్వశ్రీరాంపూర్,మార్చి31( మనం న్యూస్ ): కాల్వశ్రీరాంపూర్ మండల పెగడపల్లి గ్రామానికి చెందిన ఓదెల మల్లన్న దేవాలయ ధర్మకర్త కొండ శ్రీనివాస్, వారి సోదరుడు కొండ రాయమల్లు ల తండ్రి చంద్రయ్య (95) ఇటీవల మృతి చెందగా మంగళవారం పెగడపల్లిలోని వారి నివాసంలో పాత్రికేయులు పరమర్శించి చంద్రయ్య చిత్రపటానికి పూలు వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడు చంద్రయ్య చిన్న అల్లుడు పాత్రికేయుడు గాదర్ల వెంకట రాజం,తో పాటు పాత్రికేయులు జిలుకర రమేష్,ముస్కు అశోక్,మేడి దేవేందర్,రామగల్ల సురేష్,ఓడ్నాల అజయ్,బంగారి నవీన్,మరియు కటకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# అకాల వర్షం..అపార నష్టం



సుల్తానాబాద్, మార్చి 31 (మనం న్యూస్): సుల్తానాబాద్ మండలంలో సోమవారం తెల్లవారుజామున భారీ ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం వల్ల పలుచోట్ల మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. మండలంలోని రేగడి మద్దికుంట, కనుకుల, చిన్నకల్వల, సుద్దాల, మంచరామితో పాటు పలు గ్రామాల్లో చేతికి పంట అందే సమయంలో ఈ అకాల వర్షం పడడం రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏఈఓలు పరిశీలించారని, సుల్తానాబాద్ మండలంలో 484 మంది రైతులకు సంబంధించిన 460 ఎకరాల్లో మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి తెలిపారు, ఏ డి ఏ టెక్నికల్ అధికారి కాంతారావు నెలకొరిగిన పంటలను పరిశీలించారు, కాగా ప్రభుత్వం పంటకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# భారీ వర్షం కారణంగా చెట్టు కూలి ఇల్లు ధ్వంసం



మందమర్రి, మార్చ్ 31 :(మనం న్యూస్) సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం గాలి దుమారంతో మందమరి మొదటి జూన్ వాటర్ నెంబర్ 547 పై చెట్టు కూలి ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. ఈ సంఘటనలో ఇంట్లో నిద్రిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. త్రుటిలో తప్పిన ప్రాణాపాయం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన తెలిసిన వెంటనే ఏ ఐ టి యు సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా జనరల్ మేనేజర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.జీఎం రాధాకృష్ణ వెంటనే స్పందించి రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేశారు.సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, నాయకులు సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధితులకు అన్ని విధాల సహాయం అందించేందుకు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడతామని, చెట్టును తొలగించేందుకు రెస్క్యూ అధికారులను పిలిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే దెబ్బతిన్న క్వార్టర్ మరమ్మతుల కోసం ఏరియా జనరల్ మేనేజర్‌తో చర్చించి తగిన చర్యలు చేపడతామని వెల్లడించారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులాపూర్లో మోకాను పరిశీలించిన సబ్ కలెక్టర్

భీమిని మార్చి 31మనం న్యూస్ : భీమిని మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో గల 288సర్వేనెంబర్ లోని 4 ఎకరాల 23 గుంటల భూమిని 2018 సంవత్సరంలో. ఆకిరెడ్డి భీమయ్య పేరును ఆధార్ లింక్ చేయడంతో విషయం తెలుసుకున్న విశ్రాంత ఉపాధ్యాయుడు ఆకిరెడ్డి శంకర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ మోకాపైకి వెళ్లి పరిశీలించి వివరాలను సమర్పించాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ తహసిల్దార్ బిక్కర్ణదాసుతో కలిసి 288 సర్వే నెంబర్ మోకాపైకి వెళ్లి చుట్టుపక్కల వాళ్ళను విచారించి నట్లు తాసిల్దార్ తెలిపారు. సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్కు సమర్పించనున్నట్లు తాసిల్దార్ తెలిపారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఒరిజినల్ పట్టాదారు ఆకిరెడ్డి నానయ్య రికార్డుకు ఉ న్నాడని 2018 సంవత్సరంలో ఈ భూమిని ఆకిరెడ్డి భీమయ్య అనే వ్యక్తి ధరణిలో మేమే వారసులమని ఆధార్ సీడింగ్ చేయించుకోవడం జరిగిందని.ఈ విషయాన్ని ఫిర్యాదారుడు కలెక్టర్కు విన్నవించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేయడం జరిగిందని వాస్తవంగా నాన్నయ్యగాని వారి వారసులు గానీ ఆధార్ సీడింగ్ చేయించుకున్న భీమయ్య గాని ఎవరు మోకాపై లేరని తెలిపారు వాస్తవ పట్టాదారు మరణించి ఉండడంవల్ల భూమిని పూర్తిగా రద్దు చేసి వాళ్ల వారసులకు పట్టా చేసే విధంగా చూస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. సబ్ కలెక్టర్ వెంటా ఆర్ఐ కిషన్ రావు శ్రీదేవి సిబ్బంది ఉన్నారు



# ఐతురాజ్ పల్లిలో పశువులకు గాలి కుంట నివారణ టీకాలు



సుల్తానాబాద్, మార్చి 31 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం లోని ఐతరాజుపల్లి గ్రామం లో మంగళవారం సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యం లో పశువులకు గాలికుంట నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 250 పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు. గాలి కుంట వ్యాధి నివారణకు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. జూన్ మాసంలో పశు వైద్యాధికారి ద్వారా ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి రఘుపతిరెడ్డి, వార్డు సభ్యుడు ఎర్రం రమణ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ జూని, గోపాలమిత్రులు తిరుపతి, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సమ్మయ్య, తిరుపతి యాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలి




కోరుట్ల మార్చి 31 (మనం న్యూస్) : ఏప్రిల్ 2వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభల ముఖ్య లక్ష్యాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించడం, లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రగతి ప్రణాళిక రూపకల్పన కోసం గ్రామస్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, పారదర్శకత జవాబుదారితనాన్ని నిర్ధారించడం గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ఇప్పటికే సాధించిన విజయాలను ప్రజల ముందుంచి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు ఏప్రిల్ 4న ముహూర్తం

## రాష్ట్రంలో రసవత్తరంగా మారిన క్యాతనపల్లి చైర్మన్ ఎన్నిక

## మంత్రి వివేక్ వర్సెస్.. మాజీ విప్ బాల్క సుమన్




రామకృష్ణపూర్, మార్చి 31,(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక రాష్ట్రంలోనే సంచలనం రేకెత్తించింది. మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగగా, ఎన్నికల లెక్కింపు ఫిబ్రవరి 13న జరగగా ఆ ఎన్నికల్లో 22 వార్డులలో బిఆర్ఎస్ 10, సిపిఐ 4, కాంగ్రెస్ 7, స్వతంత్ర అభ్యర్థి 1 గెలుపొందడంతో, బిఆర్ఎస్, సిపిఐ పొత్తులో ఉండడంతో మెజార్టీ సీట్లు 14 గెలవడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ 7 గెలవగా, స్వతంత్ర అభ్యర్థితో కలిసి 8 మంది సభ్యులతో ఉ న్నారు. ఫిబ్రవరి 16న చైర్మన్గా ఉండడంతో అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ సభ్యుల మధ్య గొడవ జరగడంతో ఎన్నికల కమిషన్ వాయిదా వేయడం జరిగింది. మరుసటి రోజే ఎన్నిక నిర్వహించడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ కావడంతో మళ్లీ వేయడం జరిగింది. చైర్మన్ ఎన్నికపై బిఆర్ఎస్ హైకోర్టుకు ఆశ్రయించడంతో ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయడం జరిగింది. ఏప్రిల్ 4న చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ఉండటంతో రాష్ట్రంలో ఎంతో చర్చనీ అంశంగా మారిన ఎన్నిక ల్లో బిఆర్ఎస్, సిపిఐ పొత్తు గెలుస్తుందా, సమీకరణను మారుస్తుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో మంత్రి వివేక్, మాజీ విప్పు బాల్క సుమన్ లు ఎవరు పై చేయి సాధిస్తారు అని, ఈ చైర్మన్ ఎన్నికపై ప్రజలంతా ఆసక్తికరంగా వేచిచూస్తున్నారు.

## గొడవలో తలకు గాయాలు.. చికిత్స పొందుతూ మృతి



భీమిని మార్చ్ 31,( మనం న్యూస్) : మండలంలోని రాజారం గ్రామానికి చెందిన దుర్గం విజయ్ కుమార్ (45) పై అదే గ్రామానికి చెందిన దుర్గం దేవాజీ దాడి చేయగా గాయపడిన విజయ్ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. భీమిని ఎస్సై కోటేశ్వర్ చెప్పిన వివరాల ప్రకారం విజయ్ కుమార్ , దేవాజీలు వ్యక్తిగత కారణాలతో ఈ నెల 25న దూషించుకున్నారు. మాటామాటా పెరిగి గొడవకు దారి తీసింది. విజయ్ కుమార్ ను కొట్టి అతని తలను బల్లకు బాదడంతో మెడకు లోపల గాయలయ్యాయి. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి కరీంనగర్లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతురాలి భార్య లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడికి ఒక కూతురు ఉంది.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సూర్యనారాయణరాజుకి ఆత్మీయ వీడ్కోలు




జగిత్యాల మార్చి 31( మనం ప్రతినిధి ): పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎ ఎస్ ఐ సూర్యనారాయణ రాజు ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో అర్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్టిపిపి కార్మికుల మోకాళ్లపై వినూత్న నిరసన



జైపూర్, మార్చి :31 (మనం న్యూస్) : జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో శ్రామిక యూనియన్ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీని నిరసిస్తూ మంగళవారం మోకాళ్లపై నిలిచి వినూత్న నిరసన చేపట్టారు. ప్లాంట్ నిర్మాణానికి 8 గ్రామాల నుండి సేకరించిన 2,100 ఎకరాల భూమికి సంబంధించి భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఉద్యోగ భద్రత లేకుండా ఎక్కువమందిని కాంట్రాక్ట్ కార్మికులుగా మార్చి అన్యాయం చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నేతలు మాట్లాడుతూ భూ నిర్వాసిత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే నిరసనలు ఆందోళనగా మారి ఉద్యమ రూపంలో ఉధృతమవుతాయని హెచ్చరించారు.ఈ నిరసనలో అధ్యక్షులు పెరం రమేష్ , కార్యదర్శి తోగారి కృష్ణ ,వైస్ ప్రెసిడెంట్ ఎల్క రమేష్ ,వైస్ ప్రెసిడెంట్ జనంపెల్లి శ్రవణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దుల రాజి రెడ్డి,కోశాధికారి గొనె నరేష్, ప్రచార కార్యదర్శి గూడ మనోజ్, జాయింట్ సెక్రటరీ పత్తి నారాయణ పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని బాలుడికి తీవ్ర గాయాలు



కోటపల్లి మార్చి 31 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేటలో ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొండ్రా ఆదిత్య(6) ఇంటి బయట ఆడుకుంటుండగా, వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కోటపల్లి 108 సిబ్బంది ఈఎంటీ షాహెబాజ్, పైలట్ సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని, ఈఆర్పీసీ వైద్యుని సూచనల మేరకు గాయపడిన బాలుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అతడిని మెరుగైన చికిత్స కోసం చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సుల్తానాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన



సుల్తానాబాద్, మార్చి 31 (మనం న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక (99) రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా మంగళవారం 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఆ కాలనీ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ లు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మురికి కాల్వల ను శుభ్రం చేయడంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత , పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి గుర్తింపు కలెక్టర్ అభినందనలు



జైపూర్,మార్చి :31 (మనం న్యూస్) : జల సంరక్షణలో ముదిగుంట గ్రామ ప్రజలు ఇటీవల సాధించిన విజయానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కృషిని ప్రశంసించగా, సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సర్పంచి రవికుమార్ను ప్రత్యేకంగా అభినందించారు.జైపూర్ మండల పరిషత్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక గ్రామ పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఈ గుర్తింపు ముదిగుంట గ్రామస్తుల సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా నిలిచిందన్నారు.జల సంరక్షణలో ముదిగుంట గ్రామ నమూనాను ఇతర గ్రామాలు కూడా అనుసరిస్తే మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాబురావు పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ జాతీయ అవార్డు అందుకున్న శ్రీనివాస్




జగిత్యాల మార్చి 31( మనం ప్రతినిధి ): పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ ఉ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా కు చెందిన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో యూత్ ఉ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికై ఈ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణం అని అన్నారు.జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీనివాస్ ను జగిత్యాల డి వై ఎస్ ఓ డాక్టర్ రవి కుమార్,ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్, జనార్దన్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు,పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, అశోక్,ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్,పీడీ లు కృష్ణ ప్రసాద్, లక్ష్మీ రాం నాయక్, సీనియర్ కరాటే మాస్టర్ లు మరిపెల్లి లింగయ్య, ఆనంతుల. కాంతారావు, రవీందర్ రావు లు తదితరులు అభినందించారు.

## వాహనదారుడు సరైన ధృవ పత్రాలు ఉంచుకోవాలి : ఎస్సై వెంకటేష్



కాల్వ శ్రీరాంపూర్ (మనం న్యూస్ )మార్చి 31 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో పరిధి లో గల గంగారం క్రాస్ వద్ద ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారుడు సరైన ధృవ తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, సంపత్, సదానంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

## జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు

## జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం






కరీంనగర్ మార్చి 31(మనం బ్యూరో) : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు . రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ మంత్రి వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. గ్రామ సభ ముఖ్యమంత్రి సందేశం తో ప్రారంభించాలని అన్నారు. ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామంలో చదివి వినిపించాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం , ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమం తో పాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని ఆదేశించారు.సాంస్కృతిక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుంది అనే భావన ప్రజలలో వచ్చేలా అధికారులు పని చేయాలని అన్నారు.గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.

సీఎస్ కే.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ ప్రోగ్రాం కు మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభలో నూతన సాగు పద్ధతులు, పంట మార్పిడి విధానం, యూరియా వాడకం తగ్గించడం, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభ నిర్వహణకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సభ తరహాలో మున్సిపాలిటీలలో వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వార్డు సభలను పూర్తిస్థాయిలో రికార్డు చేసే ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని సిఎస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పలువురు అధికారులు పాల్గొన్నారు

# ఎంపీఓ ఖాజా మోయినుద్దీన్‌కు ఘనంగా వీడ్కోలు



చిగురుమామిడి: మార్చి 31 (మనం న్యూస్) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ (మండల పర్యవేక్షకులు) ఇన్చార్జి ఎంపీఓగా విధులు నిర్వహించిన మహమ్మద్ ఖాజా మోయినుద్దీన్ పదవీ విరమణ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయనకు, మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఘనంగా వీడ్కోలు పలికారు. తోటి పంచాయతీరాజ్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఖాజా మోయినుద్దీన్ తన విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిబద్ధతను కొనియాడారు. తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటూనే, మండల ప్రజలతో మమేకమై అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. ఉద్యోగ ప్రస్థానంలో పదవీ విరమణ అనేది ఒక అనివార్య ప్రక్రియ అని, ఆయన శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు, అభిమానులు, బంధుమిత్రులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మార్క రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, మాజీ సర్పంచులు, వివిధ శాఖల ఉద్యోగులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యా నేరంలో 15 మందికి జీవిత ఖైదు

కరీంనగర్, మార్చ్ 31(మనం బ్యూరో ): చెరువులలో చాపలు పట్టుకునే విషయంలో ఒకే గ్రామానికి చెందిన తెనుగు కులస్తుల మధ్య కక్ష చివరికి ఒకరి హత్యకు కారణం అయిన సంఘటనలో నిందితులుగా ఉన్న 15 మందికి జీవిత ఖైదీతో పాటు 1500 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రా సిక్యూషన్ కథనం ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన తెనుగు కులస్తులు రెండు వర్గాలుగా ఉన్నారు. ఒక వర్గం బొజ్జ, మరొక వర్గం మ్యాకల గా ఇంటిపేరుతో ఉన్నారు. మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా ఉన్న బొజ్జ తిరుపతి( 48 )బొజ్జ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చాపలు పట్టుకునే విషయంలో ఈ రెండు వర్గాల మధ్య గొడవలు జరుగుతూ కేసులు కూడా నమోదయ్యాయి. వీరి పరిధిలో రాజసముద్రం, అప్పనపల్లి చెరువులు ఉన్నాయి. సంఘంలో సభ్యత్వం ఉన్నవారే చేపలు పట్టుకునేందుకు హైకోర్టు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి తిరుపతి అనుమతులు తీసుకున్నాడు. దాంతో సభ్యత్వం లేకుండా ఉన్న మ్యాకల వర్గం వారు తిరుపతిపై కక్ష పెంచుకొని అతన్ని చంపాలని పథకం పన్నారు. అప్పనపల్లి చెరువులో నీరు తగ్గుతునడంతో చేపలకు ప్రమాదం ఏర్పడుతున్నదని తిరుపతి చెరువు పక్కను న్న ప్రతాపరెడ్డి బావి నుండి నీటిని చెరువులోకి వదలాలని అనుకున్నాడు. దీనిలో భాగంగా 2019 ఏప్రిల్ 19న సాయంత్రం బొజ్జ తిరుపతి బొజ్జ వీరేశం, బొజ్జ లచ్చయ్య,పోచయ్యల తో కలిసి ప్రతాపరెడ్డి భావి వద్ద నుండి పైపులైను వేసేందుకు వెల్లాడు. ఈ విషయం తెలిసిన మేకల వర్గం కు చెందిన మ్యాకల ధర్మరాజు (60), మ్యాకల రాములు (56), మ్యాకల పోచయ్య (42), మ్యాకల కొమురయ్య (58), మ్యాకల ఆంజనేయులు( 36), మ్యా కల వెంకటేశం( 50), మ్యా కల నవీన్ ((35), మ్యాకల ప్రవీణ్ (38), మ్యాకల శ్రీనివాస్(34)తండ్రి కొమురయ్య, మ్యాకల శ్రీనివాస్ (27) తండ్రి రాములు, మ్యాకల సంపత్ (27 ), మ్యాకల లచ్చయ్య (50), మ్యాకల సత్తయ్య (40), మ్యాకల శ్రీనివాస్ (29) తండ్రి వెంకటేశం,మ్యా కల వెంకటరాజం (60) లతో పాటు మైనర్ బాలుడు(16)లు బొజ్జ తిరుపతిపై రాళ్లతో దాడి చేసి కందువాను మెడకు చుట్టి హత్య చేశారు. ఈ సంఘటనపై బొజ్జ సమత ఇచ్చిన ఫిర్యాదు పై కరీంనగర్ రూరల్ పోలీసులు పై 16 మందిపై హత్య కేసు నమోదు చేయగా అప్పటి సీఐ కె శశిధర్ రెడ్డి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సీఎంఎస్ ఏఎస్ఐ సత్తయ్య,సిడిఓ ఎన్ .రాజేందర్ లు కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు వెంకటేశ్వర్లు, మల్యాల ప్రతాప్ సాక్షులను విచారించి వాదించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జడ్జి శివకుమార్ పై 15 మంది నిందితులకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మరో నిందితుడు బాల నేరస్థుడు కావడంతో అతనిపై కేసు జువైనల్ కోర్టులో విచారణలో ఉందని పోలీసు లు తెలిపారు

# చికెన్ వ్యాపారులపై కంపెనీల దౌర్జన్యం

కరీంనగర్, మార్చ్ 31(మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడుతూ, "మార్జిన్ (మార్జిన్) ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1, 2026 నుండి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ, కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సరైన మార్జిన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. త్వరలో కార్యాచరణ చేపట్టి కరీంనగర్ లో చికెన్ షాపులు బంద్ పై నిర్ణయం తీసుకుంటమన్నారు. ఈ సమావేశంలో ఎస్.వి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహీం తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి బానిసైన మైనర్‌కు డీ-అడిక్షన్ కేంద్రం బాట

**అలవాటు మారకపోవడంతో పోలీసుల చర్య**

**పాజిటివ్ రిపోర్ట్ తో కేసు నమోదు**

**కోర్టు ఆదేశాలతో చికిత్సకు తరలింపు**

**చెడు వ్యసనాలపై చెన్నూర్ పోలీసుల కఠిన హెచ్చరిక**

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్**


చెన్నూరు మార్చి 31 (మనం న్యూస్): చెడు వ్యసనాల బారిన పడుతున్న యువతను రక్షించేందుకు చెన్నూర్ పోలీసులు కీలక చర్యలు చేపడుతున్నారు. గంజాయి సేవనానికి అలవాటు పడ్డ 17 ఏళ్ల మైనర్ బాలుడిని గుర్తించిన పోలీసులు, కోర్టు ఆదేశాల మేరకు డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన ఈ మైనర్ బాలుడు, గత కొంతకాలంగా స్నేహితులతో కలిసి గంజాయి సేవిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. మహారాష్ట్ర నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్నాడని సమాచారం ఉండగా, ఇప్పటికే ఒకసారి అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినప్పటికీ, తన ప్రవర్తనలో మార్పు రాకపోవడం గమనార్హం. తాజాగా వచ్చిన సమాచారంతో బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, మెడికల్ ఆఫీసర్ సమక్షంలో గంజాయి పరీక్ష నిర్వహించగా పాజిటివ్‌గా తేలింది. దీంతో సెక్షన్ 27(బి) ఎన్ డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, గౌరవ చెన్నూర్ న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. కోర్టు ఆదేశాల మేరకు, అతని ప్రవర్తనలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా మంచిర్యాలలోని డీ-అడిక్షన్ కేంద్రంలో చికిత్స కోసం చేర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడిన యువకులు తమ ప్రవర్తన మార్చుకోకపోతే, చట్టపరమైన చర్యలతో పాటు డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# విరుచుకుపడిన వర్షం...మామిడి రైతుల పాలిట శాపం

జైపూర్, మార్చి 31 (మనం న్యూస్): ఎండలు మండిపోవాల్సిన వేసవి కాలంలో ఊహించని విధంగా సోమవారం రాత్రికి విరుచుకుపడిన అకాల వర్షం, ఈదురు గాలులు మామిడి రైతులను నిలువునా ముంచేశాయి. జైపూర్, మండల వ్యాప్తంగా మామిడి తోటలు గాలివాన ధాటికి తీవ్రంగా దెబ్బతిని రైతుల పాలిట శాతంగా మారాయి. మండలంలో వందలాది ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం కాయ దశకు వచ్చి ఉండగా, సరిగ్గా ఈ సమయంలో వీచిన ఈదురు గాలులకు చెట్లపై ఉన్న కాయలు భారీగా నేలరాలాయి. తోటల్లో ఎక్కడ చూసినా నేలరాలిన మామిడి కాయలే కనిపిస్తున్నాయి. దీనివల్ల లక్షల్లో నష్టం మూటగట్టుకోవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోటలను కౌలుకు తీసుకున్న రైతులు ఈ అకాల వర్షంతో మరింత ఎక్కువ నష్టపోయారు. మొదట్లో పుష్కలమైన పూత వచ్చిన తరువాత మొత్తం మాడిపోయి దిగుబడిపై ఇప్పటికే ప్రభావం పడిందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న జైపూర్, మండలాల్లోని మామిడి తోటలను అధికారులు వెంటనే సందర్శించి, నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. గాలివాన వల్ల నష్టపోయిన తోటల వివరాలను సేకరించి, తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం



కోరుట్ల మార్చి 31 (మనం న్యూస్) : వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ - 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం---సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావన--- ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని, ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ మరియు దేశ ప్రయోజనాలను ముందుంచాలని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని కోరారు. మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలు మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంద్యాడపు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన మండల నాయకులు వారు అభినందనలు తెలియజేశారు. పాల్గొన్న ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి, కంటే రాజాం, అందే రాజాం, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంఛార్జ్, సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-ఇంటి నిర్మాణం కొరకు ఆర్థికపరమైన సమస్యలు ఉంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణం పొందాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**







మల్లాపూర్ మార్చి 31 (మనం న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి. ఆర్థికపరమైన సమస్యలుంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండలం లోని ముత్యంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న. ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారులకు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందచేస్తుందని తెలిపారు. అలాగే గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులు ఇటుక, కంకర, ఇసుక మరియు బేస్మెంట్ ధరల నియంత్రనా అనుగుణంగా ఉండేలా అధికారులకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గడువులోగా వారికి కేటాయించిన ఇండ్ల టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం ప్రకారం కలిగి ఉండాలన్నారు. లబ్దిదారులు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు మేస్త్రిలను, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్థిక పరమైన సమస్యాలుంటే ఐకేపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు దశలవారీగా బిల్లు చెల్లింపులు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బేస్మెంట్, స్లాబ్ లెవెల్ నిర్మాణ ఇండ్లను పరిశీలించి నేరుగా లబ్దిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి ఆర్డీఓ నరసింహారావు, గృహనిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు మరింత శక్తినిచ్చిన పథకం మహాలక్ష్మి

**-ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఒక వరం**
**-జిల్లాలో సక్సెస్ ఫుల్‌గా పథకం సద్వినియోగం**
**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ మార్చి 31(మనం బ్యూరో) : ఆర్టీసీలో మహాలక్ష్మి ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణం ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా పై కరీంనగర్ బస్టాండ్ లో అభినందన కార్యక్రమం. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మహిళలకు మరింత శక్తిని అందించిన ఈ పథకం, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఆర్టీసీలో మహాలక్ష్మి కింద 290 కోట్ల ఉచిత ప్రయాణం ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా అవడంతో కరీంనగర్ బస్టాండ్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందడమే కాకుండా, ఉపాధి, విద్య, వైద్యం వంటి రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్యార్థులు కార్యాలయాలకు పాఠశాలలకు వివిధ పనుల కోసం వెళ్లేందుకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామ గ్రామానా ఈ పథకం పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతూ మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక అభివృద్ధిలో వినూతనమైన మార్పు తీసుకొచ్చిందని తెలిపారు. ఈ పథకం గొప్ప మైలురాయి సాధించిందని మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఫ్యామిలీ ఫంక్షన్లు కార్యాలయాలకు వెళ్లేందుకు పర్యటక ప్రాంతాలు సందర్శించేందుకు సమావేశాలకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కరీంనగర్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 6.91 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళ ప్రయాణికులు 308.84 కోట్ల లబ్ది పొందారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఈ పథకంపై విస్తృతంగా ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ ఆర్డిఓ కే మహేశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మెప్మా పీడీ స్వరూపా రాణి ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమాన్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పి మల్లేశం ఎస్ భూపతిరెడ్డి వన్ డిపో మేనేజర్ విజయ మాధురి పర్సనల్ ఆఫీసర్ సంపత్ అకౌంట్స్ ఆఫీసర్ రవికుమార్ ఆర్టీసీ అధికారులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.




### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది గొప్ప ఆలోచన

**- జమున అంగన్వాడి కార్యకర్త**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన చేసి మహాలక్ష్మి పథకానికి రూపకల్పన చేశారు. మహిళలు విద్యార్థులు విద్యా ఉపాధి కోసం ఏ ప్రాంతం నుంచైనా ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలందరికీ డబ్బు ఆదా అవుతుంది. ఆ డబ్బును పొదుపు చేసుకుంటున్నాం. ఈ పథకం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది.

### మహిళల ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర

**- బండారి రేణుక.. టీఎల్ఎఫ్ ఓబి పట్టణ సమైక్య మెప్మా**

మహిళల ఆర్థిక అభివృద్ధిలో మహాలక్ష్మి పథకం కీలకపాత్ర పోషిస్తున్నది. మహిళలు గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆర్టీసీని వినియోగించుకుంటున్నారు. ఏ అవసరం ఉన్న ఈ పథకాన్ని వాడుకుంటున్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతున్నది. మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఈ పథకంతో బలమైన అడుగు పడుతున్నది.

### ఆపత్కాలంలో అండగా నిలుస్తున్నది

**- స్వరూప అంగన్వాడి టీచర్**

మహాలక్ష్మి పథకం మంచి పథకం. ఆపత్కాలంలో మహిళలకు అండగా నిలుస్తున్నది. అత్యవసరంగా బయటకు వెళ్లేందుకు మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. చిరుద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. జీతాలు తక్కువ ఉండడం వల్ల బస్సుల్లో ప్రయాణించడం వల్ల కొంత డబ్బులను ఆదా చేసుకుంటున్నాం. మహిళల్లో ఎంతో మార్పు వచ్చింది. సమావేశాలకు ఇతర కార్యక్రమాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకుంటున్నాం. ఎంతో లాభం చేకూరుతున్నది. ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.



### డబ్బు ఆదా అవుతోంది

**- మయూరి, నవభారతి మండల సమైక్య అధ్యక్షురాలు కరీంనగర్ రూరల్ మండలం**

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వల్ల మహిళలందరికీ నెల నెల పదివేల వరకు డబ్బు ఆదా అవుతున్నది. ఆ డబ్బును పొదుపు చేయడంతో పాటు కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నాం. డబ్బు ఆదా అవడం వల్ల ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కలుగుతుంది మహిళలకు. విద్యార్థులు కూలీలు మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ పథకం విజయవంతంగా కొనసాగుతున్నది.

### మహిళలకు గొప్ప వరం

**- మార్గం లత శ్రీ, మానేరు మండల సమైక్య అధ్యక్షురాలు , కొత్తపల్లి మండలం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం గొప్ప వరం. ఇంతవరకు ఏ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చింది. ఈ పథకం ఎంతో మంది మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది. మండల జిల్లా సమావేశాలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నాం. చక్కగా వినియోగించుకుంటున్నాం మంచి పథకం..

### మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- మంజుల, మెప్మా**

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. అందులో భాగంగానే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నది. మహిళలకు ఎంతో దోహదపడుతున్నది ఈ పథకం. పిల్లలు స్కూల్కు వెళ్లేందుకు విద్యార్థులు కాలేజీకి వెళ్లేందుకు మహిళలు చిన్న చిన్న పనులు చేసుకొని ఉపాధి పొందేందుకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వ అమలు చేస్తున్నది. చార్జీల భారం లేదు. సంతోషంగా ప్రయాణిస్తున్నాం. డబ్బులను ఆదా చేసుకుంటున్నాం.

---

## డబ్బా గ్రామంలో అభివృద్ధి పథంలో అడుగులు



ఇబ్రహీంపట్నం మార్చి 31 (మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామం అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలతో వార్తల్లో నిలుస్తోంది. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

**సి.సి రోడ్డు పనుల ప్రారంభం:**
గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు బుస లక్ష్మి రాజం గారి ఇంటి నుండి రామాలయం వరకు నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు పనులను సర్పంచ్ లక్ష్మి మహేష్ ప్రారంభించారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, బుస లక్ష్మి రాజం తదితరులు పాల్గొన్నారు.

**మానవత్వమే మిన్న - డీఫ్రీజర్ వితరణ:**
గ్రామ ప్రజల అత్యవసర సౌకర్యార్థం రాపెల్లి రామకృష్ణ గారు తన స్వంత ఖర్చులతో విరాళంగా అందజేసిన డీఫ్రీజర్‌ను మండల సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ గారు ప్రారంభించారు. సమాజం పట్ల బాధ్యతతో స్పందించిన రామకృష్ణ గారిని సర్పంచ్ లక్ష్మి మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

**వారసంత పోస్టర్ ఆవిష్కరణ:**
గ్రామ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న వారసంత పోస్టర్‌ను ఎస్.ఐ నవీన్ కుమార్ గారు ఆవిష్కరించారు. ఈ సంత వల్ల స్థానిక రైతులు, వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్, గ్రామ సెక్రటరీ రవళి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంట్లో ఉరి వేసుకొని మహిళా మృతి

**- ఆడపిల్ల పుట్టిందని, అదనపు వరకట్నం తేవాలంటూ భర్త, అత్త వేధింపులు**

**- అమ్మ..అమ్మ అంటూ తల్లి శవం వద్ద రోదించిన చిన్నారి**

చిగురుమామిడి మార్చి31 (మనం న్యూస్): ఆడపిల్ల పుట్టిందని అదనపు వరకట్నం తేవాలి అంటూ భర్త,అత్త పెట్టిన వేధింపులు భరించలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా తల్లి శవం వద్ద అమ్మ.. అమ్మ అంటూ నాలుగు సంవత్సరాల చిన్నారి పాప రోధించిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నములకనూర్ గ్రామంలో మంగళవారం తీవ్ర విషాదాన్ని నింపింది.చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన పెసరి చంద్రయ్య కుమార్తె రాధికను ముల్కనూర్ గ్రామానికి చెందిన మెడబోయిన రమేష్ కు 2021లో కట్న కానుకలు ఇతర లాంఛనాలతో ఘనంగా వివాహం చేశారు.వీరికి ఒక పాప యశస్విని(4) జన్మించింది.ఆడపిల్ల పుట్టిందని భర్త,అత్త నిత్యం మానసికంగా శారీరకంగా హింసిస్తూనే,అదనపు వరకట్నం తేవాలంటూ నిత్యం ఇబ్బందులు గురి చేయడంతో తల్లిదండ్రులకి ఫోన్ ద్వారా నిత్యం రోధిస్తూ తెలిపేదని చెప్పారు.ఉరి వేసుకునే గంట ముందు తల్లిదండ్రులతో మాట్లాడిందని రోధిస్తూ తెలిపారు.మృతురాలి తండ్రి చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్విధర్ గౌడ్ తెలిపారు.రాధిక మృతికి కారణమైన భర్త రమేష్, అత్త కమలమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ చంద్రయ్య దృష్టి



నెన్నెల, మార్చి 31 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గుండ్లసోమారం గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య గారు ఈరోజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సింగతి రాణి - తిరుపతి పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్ గారికి ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల స్థాయి, సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన విధానం, మధ్యాహ్న భోజనాల నాణ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో వంటగది గదులు, సైడ్ వాల్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి, అవసరమైన మెరుగుదలలపై సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన పనులను సర్పంచ్ రాణి - తిరుపతి వివరించారు.తదుపరి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ పిల్లలకు అందుతున్న సేవలు, పోషకాహారం పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులను సమీక్షించి, గ్రామంలోని ప్రతి సైడ్ డ్రైన్ శుభ్రంగా ఉంచాలని, అవసరమైతే అదనపు కార్మికులను నియమించుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య లబ్ధిదారులు ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చూడాలని, ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, పైపులైన్ లీకేజీలను నివారించాలని సూచించారు.గ్రామ అభివృద్ధి పనులపై ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్న అదనపు కలెక్టర్చంద్రయ్య సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామానికి గ్రామపంచాయతీ కార్యాలయం మంజూరు చేయాలని సర్పంచ్ సింగతి రాణి -తిరుపతి కోరగా, కార్యాలయం మంజూరు చేస్తామని అదనపు కలెక్టర్చంద్రయ్య హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కావలసిన అన్ని పనులు పూర్తి చేయడంలో సహకరించాలని సర్పంచ్ రాణి- తిరుపతి అదనపు కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య (స్థానిక సంస్థలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఏ.హై , మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి రంజిత్ , ఉప సర్పంచ్ జాగటి వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారానికి సానుకూలం



జైపూర్ మార్చి:30 (మనం న్యూస్) : సింగరేణి అధికారుల చిరకాల సమస్యల పరిష్కారానికి సంస్థ యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. మంగళవారం హైదరాబాద్లోని సింగరేణి భవనంలో బొగ్గు గని అధికారుల సంఘం కేంద్ర కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యులతో సంస్థ అధ్యక్ష నిర్వహణ దర్శకులు, ఉత్పత్తి విభాగ దర్శకులు, ప్రణాళిక , ప్రాజెక్టుల విభాగ దర్శకులు,విద్యుత్ యంత్ర విభాగ దర్శకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతిపాదించిన పలు కీలక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అధ్యక్ష నిర్వహణ దర్శకులు ఈ నిర్ణయాలను ప్రకటించారు.అధికారుల వేతనాల పెంపుపై సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా త్వరలోనే ప్రతిపాదనలను కోల్ ఇండియాకు పంపనున్నట్లు వెల్లడించారు.

పెండింగ్లో ఉన్న పనితీరు ఆధారిత ప్రోత్సాహక బకాయిల చెల్లింపుల విషయమై తాము వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శిని కలిసి, నిధుల విడుదల, చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అధికారుల ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఒక అధికారిక వ్యవస్థాగత సమావేశం నిర్వహించి, అన్ని అంశాలపై చర్చించి తుది నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సి ఎం ఓ ఏ ఐ, ఎస్ సి సి ఎల్, బిఈసి సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు బాటలో నడిస్తే భవిష్యత్తు చీకటి




చెన్నూరు మార్చి 31 (మనం న్యూస్): యువత మత్తు పదార్థాల బారిన పడితే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడటమే కాకుండా సమాజం కూడా దెబ్బతింటుందని ఎక్సైజ్ సీఐ హరి అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మంగళవారం చెన్నూరు మండలంలోని కిష్టంపేట డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ హరి మాట్లాడుతూ, మత్తు అనే బాటలో నడిచే యువత తమ బంగారు భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినా, నిల్వ ఉంచినా, అక్రమంగా విక్రయించినా వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రమణ, కళాశాల ప్రిన్సిపాల్ మారేపల్లి పట్వర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం.. నేలరాలిన మామిడి

ఇబ్రహీంపట్నం, మార్చి 31 (మనం న్యూస్) : ఇబ్రహీంపట్నం మండలంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం మండలంలోని పలు గ్రామాలను వణికించింది. ఈ గాలుల ధాటికి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు.గత కొద్దిరోజులుగా ఎండలు మండుతుండగా, ఒక్కసారిగా వీచిన బలమైన ఈదురుగాలులకు మామిడి కాయలు పెద్ద సంఖ్యలో నేలరాలాయి. ఇప్పటికే ఈ ఏడాది మామిడి తోటలకు పూత, కాపు చాలా తక్కువగా ఉందని ఆవేదన చెందుతున్న రైతులకు, ఈ ప్రకృతి వైపరీత్యం కోలుకోలేని దెబ్బ తీసింది. చేతికి వస్తాయనుకున్న కాయలు నేలపాలు కావడంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు, ఇప్పుడు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన తమను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించి తోడ్పాటు అందించాలని ఇబ్రహీంపట్నం మండల మామిడి రైతులు కోరుతున్నారు.

